:: " *శ్రీమద్రామాయణం* - **బాలకాండ** - *సకలసంతృప్తదం* " ::

:: *శ్రీ అన్నమాచార్యుల వారి సంకీర్తన - 25.03.2023* ::

*సింగర్ : కవిత గారు అన్నమాచార్య ప్రాజెక్టు బృందం*

పల్లవి- నెల మూడు సోబనాలు నీకు నతనికే తగును
కలకాలము నిచ్చ కళ్యాణమమ్మ॥ ॥ నెల మూడు ॥

చరణం-1 రామ నామ మతనిది రామవు నీవైతేను
చామన మర్ణమతడు చామవునీవు
వామను డందురతని వామ నయనవు నీవు
ప్రేమపు మీ ఇద్దరికి పేరు బలమొకటి ॥ ॥ నెల మూడు ॥

చరణం-2 హరిపేరాతనికి హరిణేక్షవు నీవు
కరిగాచే తాను నీవు కరియానవు
సరిజలధిశాయి జలధి కన్యవునీవు
బెరసి మీ యిద్దరికి పేరు బలమొకటే ॥ ॥ నెల మూడు ॥

చరణం-3 జలజనాభు డతడు జలజముఖివినీవు
అలమేలు మంగవు నిన్న లమే తాను
ఇలలో శ్రీ వేంకటేశు డిటు నిన్నురాన మోచే
పిలిచి పేరు చెప్పే పేరు బలమొకటే ॥ ॥ నెల మూడు ॥